సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
పేజీలు : 8
prajalaastram999@gmail.com

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 279 పేజీలు: 8 గురువారం 20 -2-2025 వెల: 5/రూ -

# సీఎం రేఖా గుప్తా

ఢిల్లీలోని బీజేపీ ఆఫీసులో రేఖా గుప్తా విజయ సంకేతం


- ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠంపై వీడిన ఉత్కంఠ
- తొలిసారి ఎమ్మెల్యేను వరించిన అదృష్టం
- కలిసొచ్చిన ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నేపథ్యం
- నేడు రామ్‌లీలా మైదానంలో ప్రమాణం
- హాజరుకానున్న ప్రధాని మోదీ, బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు

2లో

# అండగా ఉన్నోళ్లనే అక్కున చేర్చుకోండి

**కష్ట సమయాల్లో పార్టీని వీడిన వారిని పక్కనపెట్టండి**

**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జీలకు పార్టీ చీఫ్ ఖర్గే సూచన**



న్యూఢిల్లీ: పార్టీ భావజాలానికి కట్టుబడి, ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీకోసం నిలబడిన వ్యక్తులను ప్రోత్సహించాలని, కష్ట సమయాల్లో పార్టీని వీడిన నేతలను దూరం పెట్టాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. 'పార్టీకి సైద్ధాంతికంగా కట్టుబడి ఉన్న వ్యక్తులను ప్రోత్సహించండి. కష్ట సమయాల్లో పారిపోయే బలహీనులకు దూరంగా ఉండండి. కొన్నిసార్లు పార్టీని బలోపేతం చేసే ప్రయత్నంలో భాగంగా కష్టకాలంలో పార్టీని వీడిన నేతలను తొందరపడి చేర్చుకుంటారు. మనం అలాంటి వ్యక్తులను దూరం పెడదాం' అని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌ఛార్జీలతో ఖర్గే సమావేశమయ్యారు. ఈ భేటీకి పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరయ్యారు.

# స్నానం, ఆచమనం నిరభ్యంతరంగా ఆచరించవచ్చు

- త్రివేణి సంగమంలో నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- గంగ, యమున నదుల్లో వ్యర్థాలు చేరకుండా చర్యలు చేపట్టాం
- కుంభమేళాపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
- ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మండిపాటు



లక్నో: మహా కుంభమేళాపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, పవిత్రమైన కార్యక్రమాన్ని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా కుట్రలకు పాల్పడుతున్నాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మండిపడ్డారు. మహాకుంభమేళాను, సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో

2లో

# గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌గా ఏపీ

సీఎం చంద్రబాబుతో పెగాసస్ క్యాపిటల్ సంస్థ ప్రతినిధుల భేటీ

దావోస్ సమావేశంలో చర్చలకు కొనసాగింపు

మార్కెట్ నుంచి ఫైనాన్స్ వరకు ప్రకృతి సాగుకు తోడ్పాటు

రైతు నుంచి వినియోగదారుడి వరకు అనుసంధాన వ్యవస్థ

ప్రకృతి సేద్యం నా కల: ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,:రైతులకు తోడ్పాటు అందించేందుకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ సంస్థలతో కలిసి పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దావోస్ పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ పలు సంస్థలకు ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆ సంస్థలను ఆహ్వానించారు. అక్కడ సీఎంతో సమావేశమైన అమెరికా సంస్థ పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ ప్రతినిధులు బుధవారం ఏపీకి వచ్చారు. ఆ సంస్థ చైర్మన్ క్రెగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెక్‌కర్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. దావోస్ సమావేశానికి కొనసాగింపుగా జరిగిన ఈ భేటీలో రానున్న రోజుల్లో కలిసి పని చేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి సేద్యంలో భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుంచి వినియోగదారుడి వరకు ఎండ్ టూ ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్,

- మిగతా 2వ పేజీలో





# కాంగ్రెస్ గ్రాఫ్ డౌన్

- ఎప్పుడైనా ఉప ఎన్నికలు..సిద్ధంగా ఉండండి బీఆర్ఎస్ విస్తృతస్థాయి భేటీలో కేసీఆర్
- కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- చంద్రబాబు ఎన్డీయే పేరిట తెలంగాణలో అడుగు పెట్టాలనుకుంటున్నారు
- తెలంగాణ మళ్లీ వలసవాద కుట్రలకు బలి కావొద్దు..
- అదే జరిగితే రాష్ట్రం కోలుకోకుండా ఆగమయ్యే ప్రమాదం
- తెలంగాణకు రాజకీయ అస్తిత్వం, రక్షణ కవచం బీఆర్ఎస్ పార్టీనే అన్న మాజీ సీఎం

హైదరాబాద్: 'రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ వేగంగా పడిపోతోంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఇంత త్వరగా వ్యతిరేకత వస్తుందని అనుకోలేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టులో గట్టిగా కొట్లాడుతున్నాం. ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జనం కోరుకుంటున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఈ విషయాన్ని నేను గమనిస్తున్నా. చంద్రబాబు నాయుడు ఎన్‌డీఏ పేరిట మళ్లీ ఏదో ఒక రూపంలో తెలంగాణలో అడుగు పెడుతానంటున్నడు. తెలంగాణ

మిగతా 2వ పేజీలో...

# 1 నుంచి 5 వరకు ప్రత్యేక అసెంబ్లీ!

- ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లపై 3 బిల్లులు
- సభలో చర్చ నిర్వహించి బిల్లులకు చట్టబద్ధత
- మార్చి 10 నుంచి పార్లమెంటు సమావేశాలు
- అదే రోజు ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి రేవంత్
- బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కేంద్రానికి వినతి
- అఖిలపక్ష నేతల్ని ఢిల్లీ తీసుకెళ్లే యోచన!
- అన్ని పార్టీలకు త్వరలో సీఎం లేఖలు

2లో



# చంద్రబాబూ.. ఇకనైనా కళ్లు తెరువు

- గుంటూరు మిర్చి యార్డులో వైఎస్ జగన్ కన్నెర్ర
- నిరుడు మిర్చి క్వింటాల్ 27 వేలు నేడు మిర్చి క్వింటాల్ 10 వేలు కరువే
- ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు.. పత్తి, మినుము, కందులు, టమాటా.. అదే దుస్థితి
- దిగుబడులు పడిపోయాయి.. పంటలకు 'మద్దతు' లేదు.. రైతన్నకు 'భరోసా' కరువు
- సూపర్ సిక్స్ హామీలన్నీ ఎగ్గొట్టి.. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

# ఏడాది అభివృద్ధిని ప్రజలకు వివరించండి

- ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహం
- పార్టీ నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించిన పీసీసీ చీఫ్

హైదరాబాద్, :పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన బుధవారం కాంగ్రెస్ పార్టీ జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,



ప్రజల అస్త్రం

గురువారం
20 -2-2025



# 1 నుంచి 5 వరకు ప్రత్యేక అసెంబ్లీ!?

హైదరాబాద్,:ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని భావిస్తోంది. వర్గీకరణకు చట్టబద్ధతపై ఒక బిల్లు, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై మరొకటిబీ విద్య, ఉపాధి రంగాల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించనుంది. ఇందుకోసం మార్చి 1 నుంచి 5 వరకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లపై మూడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. వాటిపై చర్చ జరిపి, ఆమోదించిన అనంతరం చట్టబద్ధత కల్పించనుంది. ఈ నేపథ్యంలో మూడు బిల్లుల ముసాయిదాల రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. త్వరలోనే ప్రభుత్వానికి ముసాయిదాలు అందనున్నాయి. అవి అందిన వెంటనే రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై చర్చించనుంది. ఆ తర్వాత వాటిని ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేయనుంది. రాష్ట్రంలోని ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలంటూ ఏకసభ్య కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందించిన విషయం తెలిసిందే. మాల, మాదిగల్లోని ఉపకులాలన్నింటినీ మూడు గ్రూపులుగా విభజించింది. గ్రూపు%-%1లో సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా అత్యంత వెనకబడిన, పట్టించుకోని కులాలను చేర్చి వారికి 1 శాతం రిజర్వేషన్ కల్పించింది. గ్రూపు%-%2లో ఒక మోస్తరుగా లబ్ధి పొందిన కులాలను చేర్చి వారికి 9 శాతాన్ని ప్రతిపాదించింది. గ్రూపు%-%3లో మెరుగైన ప్రయోజనాలను పొందిన కులాలను చేర్చి వారికి 5 శాతాన్ని కేటాయించింది. మొత్తంగా కమిషన్ రాష్ట్రంలోని 59 కులాలకు 15 శాతం రిజర్వేషన్లను కేటాయించింది. సర్కారు ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేసింది. నివేదికను బిల్లు రూపంలోకి తీసుకొచ్చి, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. అలా చేస్తే రిజర్వేషన్ల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, కమిషన్ గడువును తాజాగా పెంచడంతో వర్గీకరణలో ఏవైనా మార్పులు ఉంటాయా? అనే చర్చ కూడా జరుగుతోంది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఆ తర్వాత విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనుకుంది. ఇప్పటివరకు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. వాటికి అదనంగా మరో 13 శాతం పెంచాలని నిర్ణయించింది. బీసీలకు పెంచే రిజర్వేషన్‌ను ఏ, బీ, సీ, డీ, ఈ విభాగాల వారీగా పెంచాలని యోచిస్తోంది. అధికారులు కూడా ఆ మేరకే ముసాయిదాలు రూపొందించనున్నట్లు సమాచారం. అయితే బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చేసే చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తే సరిపోదని న్యాయనిపుణులు చెబుతున్నారు. పెంచిన రిజర్వేషన్లు అమలు కావాలంటే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలి. లేదా పార్లమెంటులో ఈ చట్టాన్ని ఆమోదింపజేసి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. ఈ చట్టానికి కేంద్రం ఆమోదం తెలపకపోతే పోరాటం చేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొనిపోవాలని యోచిస్తోంది. అన్ని పార్టీలకు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి లేఖలు రాయనున్నట్లు తెలిసింది.

# కాంగ్రెస్ గ్రాఫ్ డౌన్

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ వలసవాద కుట్రలకు బలికావొద్దు..’ అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం, బీఆర్ఎస్ ప్రస్థానం, సంస్థాగత నిర్మాణం, పార్టీ రజతోత్సవాల నిర్వహణ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తదితర అంశాలపై మాట్లాడారు.

### సీఎంకు పాలనపై పట్టు లేదని తేలిపోయింది

‘తెలంగాణ ప్రజలకు నచ్చి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాలేదు. అధికారంలో వచ్చినా కాంగ్రెస్‌కు అచ్చి రాలేదు. మంత్రివర్గానికి, సీఎంకు నడుమ సమన్వయం లేదు. ఐఏఎస్, ఐపీఎస్‌లు అవినీతికి పాల్పడుతున్నారని సీఎం చెప్పడం ద్వారా ఆయనకు పాలనపై పట్టు లేదని తేలిపోయింది. మనం ఏటా రూ.15 వేల కోట్ల ఆదాయం పెంచుకుంటూ వచ్చి ప్రజలకు కావాల్సినవి సమకూర్చాం. కానీ గడిచిన మూడు త్రైమాసికాల్లో రూ.12 వేల కోట్ల ఆదాయాన్ని రాష్ట్రం కోల్పోయింది. ఆర్థికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసి ఖజానాను ఎలా నింపాలో వారికి తెలియడం లేదు..’ అని కేసీఆర్ అన్నారు. ‘తెలంగాణ సమాజం సామాజిక, చారిత్రక అవసరాల కోసం తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ పార్టీ. అలా పురుడు పోసుకున్న బిడ్డను నలిపివేయాలని ఎన్నో కుట్రలు సాగాయి. గతం గాయాల నుంచి కోలుకుంటున్న మనం తిరిగి వలసవాద పాలకుల చేతిలో పడితే తెలంగాణ కోలుకోకుండా ఆగమయ్యే ప్రమాదముంది. తెలంగాణకు రాజకీయ అస్తిత్వం, రక్షణ కవచం బీఆర్ఎస్ పార్టీనే. తెలంగాణకు శాశ్వత న్యాయం జరగాలంటే ప్రజలను తిరిగి చైతన్యం చేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉంది..’ అని బీఆర్ఎస్ అధినేత చెప్పారు. తెలంగాణ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఇతర ముఖ్య నేతలు

### 7 నెలల పాటు సంస్థాగత నిర్మాణం

‘ఏప్రిల్ 10 నుంచి అక్టోబర్ వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై పనిచేయాలి. ఏప్రిల్ 10న పార్టీ ప్రతినిధుల సభ, అదే నెల 27న బహిరంగ సభ నిర్వహిస్తాం. దీనికి సంబంధించి సబ్ కమిటీ బాధ్యతలు హరీశ్‌రావుకు అప్పగిస్తున్నాం. ఏప్రిల్ 10 నుంచి సభ్యత్వ నమోదుతో పాటు గ్రామ, వార్డు, పట్టణ, మండల, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీల ఏర్పాటు జరుగుతుంది. అక్టోబర్‌లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. సంస్థాగత శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ కూడా ప్రకటిస్తాం. త్వరలో 30 మందికి పైగా కీలక నేతలతో భేటీ జరిపి అన్ని అంశాలపైనా స్పష్టమైన కార్యాచరణ ప్రకటిస్తాం. సోషల్ మీడియా సహా పార్టీ అనుబంధ కమిటీలను బలోపేతం చేస్తాం..’ అని కేసీఆర్ తెలిపారు. కొత్త తరంలో తెలంగాణ సోయి లేనందుకే ఓటమి ‘రాజకీయ పార్టీలకు అధికారమే పరమావధి. కానీ బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రయోజనాలే ప్రాధాన్యత. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. కొత్త తరంలో తెలంగాణ సోయి లేనందునే పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయాం. కొత్త తరానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ నేపథ్యం, బీఆర్ఎస్ పోషించిన పాత్రను వివరించాలి. తెలంగాణ చరిత్రను అర్థం చేసుకుంటే గుండె బరువెక్కుతుంది. భారతదేశంలో విలీనం తర్వాత కూడా తెలంగాణ ఒక రాష్ట్రంగా తన రాజకీయ అస్తిత్వాన్ని చాటుకోలేక పోయింది. రాజకీయంగా తెలంగాణ నాయకత్వాన్ని విస్మరించి కాంగ్రెస్ అడుగడుగునా కుట్రపూరిత రాజకీయాలు చేసింది. వలసాంధ్ర ముఖ్యమంత్రులు తెలంగాణను అన్ని విధాల నాశనం చేశారు. తెలంగాణలో నెత్తురు ఏరులై పారిన సందర్భంలో నా ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైంది.దతెలంగాణ జాతి ప్రస్థానంలో తలెత్తిన గాయాలు బాధలను పూర్తిగా తొలగిపోయే విధంగా, స్వేచ్ఛావాయువులు పీల్చుకునే విధంగా తెలంగాణ తనకు తాను నిలబడాలనే ఆకాంక్షతో పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పార్టీ యంత్రాంగంతో పాటు కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, వివిధ వర్గాలను కలుపుకోవాలి. తెలంగాణ ఉద్యమ తరహాలో పార్టీ రజతోత్సవ వేడుకలు ఏడాది పొడవునా నిర్వహించాలి. తెలంగాణ చరిత్ర, బీఆర్ఎస్ ప్రస్థానాన్ని వివరించే డాక్యుమెంటరీలకు రూపకల్పన జరగాలి.


# స్నానం, ఆచమనం నిరభ్యంతరంగా ఆచరించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. కుంభమేళా కేవలం ఒక మతపరమైన కార్యక్రమం కాదని చెప్పారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక అని స్పష్టంచేశారు. మన ప్రాచీన గ్రంథాల్లో కూడా కుంభమేళా ప్రస్తావన ఉందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో ఇప్పటిదాకా 56 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని వివరించారు. కుంభమేళా ప్రాధాన్యతను తగ్గించడానికి విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. భారతీయ ఆత్మ అయిన సనాతన ధర్మం గౌరవాన్ని మరింత పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలోని నీళ్లు స్నానానికి పనికిరావంటూ కొన్ని సంస్థలు, వ్యక్తులు చేస్తున్న వాదనను యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. త్రివేణి సంగమంలో నీళ్లు కలుషితమయ్యాయంటూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కుంభమేళా గురించి అసలేమీ తెలియని వాళ్లే ఇలాంటి దుష్ప్రచారానికి తెరతీశారని ధ్వజమెత్తారు. అక్కడి నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని స్పష్టంచేశారు. కేవలం స్నానాలకే కాదు, తాగడానికి సైతం ఆ నీళ్లు పనికొస్తాయని తేల్చిచెప్పారు. కుంభమేళాలో స్నానం, ఆచమనం నిరభ్యంతరంగా ఆచరించవచ్చని ఉద్ఘాటించారు.

# గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌గా ఏపీ

(మొదటిపేజీ తరువాయి)



ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఏపీని గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రైతుసాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్ ట్రస్ట్ సంస్థలు ఒప్పందం చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని, ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతోందని, రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ అనేవి కీలకం కానున్నాయని సీఎం చెప్పారు. ఈ దిశగా రైతులను, ఉత్పత్తిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యం తన కల అని సీఎం చెప్పారు. దీనికి సహకరించాల్సిందిగా ఆసంస్థల ప్రతినిధులను కోరారు. కాగా, రాష్ట్రంలో ప్రస్తుతం 12.5 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతోంది. 2028-29 నాటికి 40 లక్షల మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి, తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు జరిగేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏడాది అభివృద్ధిని ప్రజలకు వివరించండి

(మొదటిపేజీ తరువాయి)

జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 55 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు చేపట్టామని, దాదాపు రెండు లక్షల కోట్ల పెట్టుబడులుతేవడం జరిగిందని, ఇవన్నీ యువతకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఇన్చార్జ్‌గా నియామకమైన తర్వాత తొలిసారిగా మీనాక్షి నటరాజన్ జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణను దేశానికి ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దామని అన్నారు. అంతా కలిసికట్టుగా పనిచేయాలని, పట్టభద్రుల ఎన్నికలను క్యాడర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలని సూచించారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బుధవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణమోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చంద్రబాబూ.. ఇకనైనా కళ్లు తెరువు



అమరావతి: రాష్ట్ర సచివాలయానికి... ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న గుంటూరు మిర్చి యార్డులో అన్నదాతలు పడుతున్న అగచాట్లు చంద్రబాబుకు కనిపిస్తున్నా కళ్లు మూసుకుని కూర్చున్నారని వైఎస్సార్ సీపీఅధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘రాష్ట్రంలో రైతు బతికే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం అన్నదాతల పాలిట శాపంగా మారింది. ఏ రైతన్నా సంతోషంగా లేడు. అన్నదాతల అవస్థలు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు” అని మండిపడ్డారు. ‘ఇవాళ రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. మరోవైపు దిగుబడులు పడిపోయాయి. మొన్నటి వరకూ ధాన్యం రైతుల కష్టాలు చూశాం.. ఇవాళ మిర్చి రైతుల కష్టాలను చూస్తున్నాం. ఒక్క మిర్చే కాదు.. పత్తి, మినుము, కందులు, పెసర, టమాటా.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు గిట్టుబాటు ధర దక్కని దుస్థితి నెలకొంది. దళారులకు తావు లేకుండా పంటల కొనుగోళ్లు జరిపి రైతులను ఆదుకున్న ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఈ క్రాప్ గాలికి వదిలేశారు. ఉచిత పంటల బీమా ఎత్తివేశారు. సీజన్ ముగిసేలోపు ఇన్‌పుట్ సబ్సిడీకి స్వస్తి పలికారు. ఇస్తున్న పెట్టుబడి సాయాన్ని నిర్దాక్షిణ్యంగా తీసేశారు. ఇక ఇస్తామన్న దాన్నీ ఎగ్గొట్టారు. సూపర్ సిక్స్‌లో చెప్పినవన్నీ విస్మరించారు. సున్నా వడ్డీ రాయితీ అందడం లేదు. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి నాణ్యమైన సాగు ఉత్పాదకాలు అందించే విధానానికి తిలోదకాలిచ్చారు. నాడు సీఎం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ధరలను సమీక్షిస్తూ ఎక్కడైనా పతనమైతే వెంటనే రంగంలోకి దిగి రైతులను ఆదుకుంటే నేడు దళారీల దయాదాక్షిణ్యాలకు వదిలేశారు. రైతుల జీవితాల్లో వెలుగులు చూసేందుకు వైఎస్సార్ సీపీ హయాంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు ఏవీ ఈరోజు కనిపించడం లేదు’ అని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరులోని మిర్చి యార్డుకు వచ్చిన వైఎస్ జగన్ రైతులను కలిసి వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కనీస మద్దతు ధర కూడా దక్కకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని మిర్చి రైతులు ఆయన వద్ద మొర పెట్టుకున్నారు. వారి కష్టాలు, బాధలు తెలుసుకుని చలించిపోయారు. సావధానంగా సమస్యలు ఆలకించి ధైర్యం చెప్పారు. అనంతరం మిర్చి యార్డు బయట వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ ఖాతాలోనూ తన పర్యటన వివరాలను పంచుకున్నారు. రైతన్నలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలిరావడంతో మిర్చి యార్డు ప్రాంతం కిక్కిరిసిపోయిందని.. అందువల్ల మీడియా ద్వారా పూర్తిగా మాట్లాడలేకపోయానని.. అన్ని అంశాలను ట్వీట్‌లో పొందుపరుస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. గుంటూరులో భారీగా హాజరైన జన సందోహానికి అభివాదం చేస్తున్న వైఎస్ జగన్ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలకు అడుగడుగునా కష్టాలు, నష్టాలే మిగులుతున్నాయి. పంటలకు మద్దతు ధర దేవుడెరుగు.. అమ్ముకుందామన్నా కొనేవారు లేక అల్లాడుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చారురు.. మళ్లీ రైతులను పట్టి పీడించడం మొదలు పెట్టారు. అటు తెగుళ్లతో దిగుబడి తగ్గిపోవడం.

# సీఎం రేఖా గుప్తా

న్యూఢిల్లీ,ఢిల్లీ కొత్త సీఎం ఎవరనే ఉత్కంఠ వీడింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా(50) ఎంపికయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె షాలిమార్ బాగ్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన శాసననసభాపక్ష సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు రేఖా గుప్తను తమ నాయకురాలిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి బీజేపీ అధిష్టానం ప్రతినిధులుగా మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ కార్యదర్శి ఓం ప్రకాశ్ ధన్‌కర్ హాజరయ్యారు. సీఎం రేసులో ముందున్నారని ప్రచారం జరిగిన పర్వేశ్ వర్మ, విజేంద్ర గుప్త ఆమె పేరును శాసనసభాపక్ష నాయకురాలిగా ప్రతిపాదించారు. ఆ వెంటనే ఎమ్మెల్యేలంతా అంగీకరించారు. అనంతరం రేఖా గుప్త ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏర్పాటుకు సక్సేనా ఆమెను ఆహ్వానించారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. దీనికి ప్రధాని మోదీ, బీజేపీ, ఎన్డీయే పాలిత సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకారం కోసం ఢిల్లీలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. 1974 జులై 19న హర్యానాలోని జుల్నాలో రేఖా గుప్త జన్మించారు. ఆ తర్వాత రెండేళ్లకే ఆమె తండ్రి ఉద్యోగరీత్యా ఢిల్లీకి వచ్చారు. దీంతో ఆమె విద్యాభ్యాసమంతా ఢిల్లీలోనే సాగింది. 1992లో దౌలత్ రామ్ కాలేజీలో ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించారు. న్యాయవాద విద్యనభ్యసించారు. 1996-97లో ఏబీవీపీ తరపున ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ అధ్యక్షురాలిగా గెలిచారు. ఢిల్లీ పితంపురా కౌన్సిలర్‌గా గెలిచి, ఆ తర్వాత మేయర్‌గా పని చేశారు. 2015, 2020 ఎన్నికల్లో షాలీమార్ బాగ్‌లో బీజేపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో 29,595 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి వందనపై తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. రేఖా గుప్తా ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా సేవలు అందించనున్నారు.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
3
ప్రకాశం - బాపట్ల
గురువారం 20 -2-2025



# ప్రజల సేవకె దామచర్ల కుటుంబం అంకితం

## దామచర్ల కుటుంబాన్ని 40 ఏళ్లు గా ఆదరిస్తూనే ఉన్నారు

## నమ్మి ఆదరించారు అండగా ఉంటాను, ఎల్లవేళలా రుణపడి ఉంటా.

## ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య.



**మర్రిపూడి : అస్త్రం ప్రతినిధి :** మండలంలోని దామచర్ల కుటుంబాన్ని 40 సంవత్సరాలుగా ఆదరిస్తూనే ఉన్నారని,ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను రుణపడి ఉంటానాని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు, మండల కేంద్రమైన మర్రిపూడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో సత్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,ఈ సమావేశానికి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు, ఈసందర్భంగా శ్రీనివాసులు పలు సమస్యలను సత్య ముందుకు తీసుకురాగా,పొగాకు, కంది పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో సర్వ సోపాలన్నారు, వెనుకబడిన మండలం కావడం కారణంగా మర్రిపూడి చెరువుకి సాగర్ జలాలు అందించే%శీ%దుకు కృషి చేయాలని సత్యాకు విన్నవించారు, మొదటిగా మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న ప్రధాన శాఖల్లో కొందరు అధికారులు వైసిపి ముసుగులోని ఉండి పనిచేస్తున్నారని, మన కార్యకర్తలకు ప్రజలకు సక్రమంగా పనిచేయడం లేదని దాసరి వెంకటేశ్వర్లు సభ ముఖంగా తెలిపారు, మారి టైం బోర్డు చైర్మన్ సత్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కష్టపడి పని చేశారని పార్టీ గెలుపు కోసం మీ ఆధ్వర్యంలో మరికొంతమందిని మన పార్టీలో చేర్చారని అందరికీ న్యాయం జరిగే విధంగా సమన్వయంతో పనులు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిని మంచి మెజారిటీతో గెలిపించాలని మరల 2029 ఎన్నికల్లో కూడా గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, అధికారులందరూ అందుబాటులో ఉంటారు, గ్రామాల వారిగా మీ సమస్యలని ఒక్కొక్కరు ఒక్కొక్కటి మా దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా పనులు చేసేందుకు నేను అందుబాటులో ఉంటానన్నారు,ఏ ఒక్కరు కూడా అధైర్య పడవద్దు అని నేను, మంత్రి మీ అందరికీ అందుబాటులో ఉండి మీ పనులు చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు, మర్రిపూడి లక్ష్మీనరసింహస్వామి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు అనుమతులు ప్రభుత్వం నుండి వచ్చాయని తారు రోడ్ నిర్మాణ పనులు పూర్తికావస్తున్నాయని, అలాగే కొండపైన స్వామి వారి పాదాల చెంత 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమాన్ రెడ్డి,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ,మర్రిపూడి నీటి సంఘం అధ్యక్షులు సారెడ్డి నరసింహారెడ్డి,టిడిపి నాయకులు చేరెడ్డి పెద్ద నర్సారెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు దామచర్ల సత్య, మండల నాయకులు పులమాలలు వేసి నివాళులర్పించారు.







# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

## ఎస్సై ప్రేమ్ కుమార్

**కొండిపి అస్త్రం ప్రతినిధి :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని వాహనాన్ని స్వాధీనిపరచుకున్నట్లు ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయము 07.30 కి కొండపి ఎస్సై కి అందిన సమాచారం మేరకు కొండపి మండలం తాటాకులపాలెం గ్రామ శివారులో వాహన తనిఖీ చేస్తుండగా ఏపీ 39 యు బి 9512 నెంబర్ గల అశోక్ లైలాండ్ మిని వాహనంను ఆపి తనిఖీ చేయగా ఆ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఒక్కొక్క బస్తాలో 50 కేజీ లు బియ్యం కలిగిన 40 బస్తాల రేషన్ బియ్యం, వాహనంలో లభించాయన్నారు. బియ్యం తరలిస్తున్నవట్టికొండ.బంగారయ్య గరితోటి.అశోక్ లను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఉత్సాహంగా జ్ఞానజ్యోతి శిక్షణ

## యంఇఓ లు ఆంజనేయులు, మల్లూనాయక్





**యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి:** మండలులోని జి హెచ్ యస్ లో రెండో రోజు అంగన్ వాడీ కార్యకర్తల జ్ఞాన జ్యోతి శిక్షణాతరగతుల కార్యక్రమాలు ఉత్సాహ పూరిత వాతావరణం లో జరిగినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు.ఆటలు పాటల ద్వారా చిన్నారులకు బాగా దగ్గరయ్యేందుకు అవకాశం వుంటుందనీ , ముందుగా ఉపాధ్యాయులైన మీరు ఉత్సాహంగా పాల్గొంటే చిన్నారులకు బాగా బోధించే అవకాశం వుంటుందనీ,చక్కనో భాగస్వామ్యం తో పాల్గొన్న వారిని బహుమతులతోఅభినందిం చారకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నవారిని ఆదర్శంగా తీసుకుని అందరూ కృత్యాధార పద్ధతిలో ఉత్సాహంగా పాల్గొనాలని మరో యంఇఓ మల్లూనాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి లు శ్రీ లక్ష్మి నారాయణ , మల్లికార్జున రెడ్డి , సూపర్ వైజర్లు పద్మజ , సుజాత చక్కని ప్రణాళికతో టైం టేబుల్ ఆధారంగా కార్యక్రమాలు చక్కగా నిర్వహించారనీ యంఇఓ లు , కోర్సుడైరెక్టర్ లుఅభినందించారు.ఈ కార్యక్రమంలో సిఒర్ యంటీ లు మూర్తి , దుర్గారావు , కోటేశ్వరరావు , యల్లయ్య %డ% ఉపాధ్యాయులు వినయ్ తక్కని సహకారం అందించారనీ అభినందించారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
గురువారం 20 -2-2025



# వారాబంది విధానాన్ని పగడ్బందీగా మలిచేయాలి

## జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా



**ఒంగోలు అస్త్రం ప్రతినిధి:** వారాబంది విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మన జిల్లా సరిహద్దు 85/3 మైలు వద్ద నుంచి వస్తున్న నాగార్జునసాగర్ నీటిని నిరంతరం గమనిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. వస్తున్న నీటిని పరిగణనలోకి తీసుకొని జిల్లాలో నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లించాలని దిశానిర్దేశం చేశారు. రైతులు కూడా సాగు అవసరాలకే వినియోగించుకోవాలని, నీటిని వృధా చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించేలా అవగాహన కల్పించాలన్నారు. గత డి.ఆర్.సీ సమావేశంలో గౌరవ ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపైనా ఈ సందర్భంగా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ.వరలక్ష్మి, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. నాగ మురళి, ఇరిగేషన్ ఈ.ఈ.లు, డి.ఈ.ఈ. లు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ



**కందుకూరు అస్త్రం ప్రతినిధి:** కందుకూరు మండలంలో చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో శ్రీ స్కంద పురి ఉద్యానవనం పక్కన ఉన్న బజరంగీ సెంటర్ వద్ద నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా పామూరు రోడ్డు వరకు సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ హిందూ బంధువులందరూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండ సంచాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ నేడుసనాతన హిందూ ధర్మం, హిందూ దేవాలయాలు ఉన్నాయంటే అది కేవలం చత్రపతి శివాజీ మహారాజ్ పుణ్యమేనన్నారు. మనదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ మన దేశాన్ని ప్రేమించాలని, మన దేశంలో ఉంటూ ఇతర దేశాల్ని ప్రేమించి, మన దేశాన్ని ద్వేషించే వాళ్లు వారికి నచ్చిన దేశాలకు వెళ్ళిపోవచ్చని డాక్టర్ తన్నీరు మల్లికార్జున అన్నారు. ఈ భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న బాలుడు వేసిన శివాజీ వేషం అందరినీ ఆకట్టుకుంది. కందుకూరు బిజెపి నాయకులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందువులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణే పోలీసుల లక్ష్యం

### సీఐ సోమశేఖరం



**కొండేపి అస్త్రం ప్రతినిధి :** ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొండేపి సీఐ జి సోమశేఖర్ తెలిపారు. సిఐ సోమశేఖర్,ఎస్ఐ ప్రేమ్ కుమార్ %డ% సిబ్బంది కొండేపి నుండి టంగుటూరు కి వెళ్లే రహదారిలో గురుకుల పాఠశాల దాటిన తరువాత యాక్సిడెంట్స్ నిరోధించుటలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ముళ్ళపోదలను చెట్లను డోజర్ సహాయంతో తొలగించారు. రహదారికి ఇరువైపులా ముళ్ళపదలు ఉంటే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని తొలగిస్తున్నట్లు సిఐ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనం నడుపు సమయంలో ట్రాఫిక్ రూల్స్ ను తప్పక పాటించాలని,ట్రాక్టర్లలో ప్రయాణం చేసే సందర్భంలో డోర్లు ఓపెన్ చేయరాదని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని అదే విధంగా అతివేగంతో వాహనం నడపడం వల్ల తనకు గాని ఇతరులకు గాని ప్రాణ నష్టం కలిగే అవకాశం ఉన్నదని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటించినట్లయితే యాక్సిడెంట్లను నిరోధించవచ్చని సూచించారు.

## అధికారులను కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు

### సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు : సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ.



అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల పట్టణంలోటౌన్ సీఐ మాట్లాడుతూ జిల్లా అధికారులను కించపరిచేవిధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేసిన గుండారపు గణేష్, ఆకుల శ్రీనివాస్ రెడ్డి పై కేసులు నమోదు చేయడంతో పాటు మరి కొంత మంది పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లా అధికారుల గురించి, వారి వ్యక్తిగత విషయాలకు సంబంధించి అసభ్యకర పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.అధికారులు, ఇతరులను కించపరిచేవిధంగా, మనోభావాలు దెబ్బతినే విధంగా సామాజిక మాధ్యమాలు పోస్టులు చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ పై అసత్య ప్రచారాలు చేసే వారి పై కేసులు నమోదు::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పై ఎటువంటి కేసులు లేవు

**అసత్య ప్రచారాల నేపథ్యంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వ్యక్తిత్వాన్నికి మచ్చ తెచ్చెలా అసత్య ప్రచారాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పై వివిధ కేసులు ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, తన పై ఎటువంటి కేసులు లేవని, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలు పోస్ట్ చేస్తున్న వారి పై, అసత్యాలను ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని , ఇప్పటికే కొంత మంది పై కేసులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆదారంగా మీడియా సామాజిక మాధ్యమాలలో వార్తలను ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన బోయినిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు...

### ప్రిన్సిపాల్ రఘునాథ్

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 19):** .రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న హాసిని, మరియు మేఘన, లు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్, తెలిపారు. ఈ పరీక్ష లో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12000 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను మొత్తంగా 48000 రూపాయలు స్కాలర్షిప్ రూపంలో వస్తాయని తెలియచేసారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయురాలైన ఇరప నాగలక్ష్మి, క్లాస్ టీచర్ కాసు శ్రీనివాస్, ల ను మరియు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, అధ్యాపక,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో 100 సీట్లకు మరియు 7,8,9 10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. కావున ఆసక్తి గల వారు http://telanganams.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు ప్రిన్సిపాల్ తెలిపారు.



## సోషల్ మీడియాలో అధికారులపై అసత్య ప్రచారం చేస్తూ, రెచ్చ కొట్టేవిధంగా పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు..



అస్త్రం ప్రతినిధి :ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శశిధర్ గౌడ్ s/o నర్సయ్య , కులం గౌడ్ అనునతడు కందికట్కూర్ గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా, శాంతి భద్రతలకు సమస్య కలిగే విధంగా పోస్టులు పెడుతూ తనకు పోలీస్ అధికారులతో పరిచయాలు ఉన్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్న శశిధర్ గౌడ్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ఇలా ఎవరైనా సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన పోలీస్ అధికారుల పేరు వాడుకుంటూ దుష్ప్రచారం చేసిన కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోబడుననీ హెచ్చరించారు.

## మట్టపల్లి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రికి వినతి



**మఠంపల్లి, ఫిబ్రవరి 19,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పదకొండు వందల చరిత్ర కలిగిన మట్టపల్లి గ్రామంలోని కృష్ణానది తీరంలో వెలసిన శ్రీలక్ష్మీనృసింహ స్వామి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా ప్రకటించి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ రామిశెట్టి వెంకట అప్పారావు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ఉత్తమ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఫోన్లో మాట్లాడి తన కార్యాలయం నుండి మంత్రి జూపల్లి కార్యాలయం కు లెటర్ పంపడం జరిగిందని అప్పారావు తెలిపారు. తమ వినతిపై వెంటనే స్పందించిన మంత్రికి ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 19):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపెట గ్రామం లో బుధవారం రోజు చత్రపతి శివాజీ, 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు . ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు,హజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వాడని చెప్పుకొచ్చారు . మీ రక్తాన్ని ధార పోయండి మీకు దేశ ద్రోహుల నుంచి విముక్తి కలిగిస్తానని శివాజీ అన్నాడని తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com


# మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్

**చంద్రశేఖరపురం: అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం పానకాల రావు పరిశీలించారు. ముందుగా ఆయన నారాయణస్వామి దర్శించుకుని అనంతరం మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను సూచించారు.

# ఆల్ట్రా బైట్ సిమెంట్స్ నిర్మాణానికి భూమి పూజ



**మఠంపల్లి, ఫిబ్రవరి 19,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెంలోని లలిత సిమెంట్స్ కర్మాగారం నిర్మాణ దశలో నిలిచి పోవడంతో ఆయొక్క కర్మాగారాన్ని బ్యాంకర్లు వేలం పాట నిరహించడం జరిగింది. వేలం లో ఆల్ట్రా బైట్ సిమెంట్స్ వారు లలిత సిమెంట్స్ ను దక్కించుకున్నారు. ఈమేరకు సంస్థ చైర్మన్ నన్నూరి జయరాం, ఎం డి దీక్షిత్ బాబులు బుధవారం భూమి పూజనిర్వహించారు. ఈకార్యక్రమంలో మంజునాథ్ శ్రీనివాస్, పందిరి పుల్లారెడ్డి, వై. శ్రీనివాస్ రెడ్డి(వై ఎస్ ఆర్ )పి ఏ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాఖం నరసింహారావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, మాజీ ఎం పి టి సి మేడి సామెలు, అమరారపు ప్రవీణ్, జాన్ బాబా, పల్లెగుంత దస్తగిరి, నాయుడు అంజినేయులు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# గీర్వాణి పాఠశాలలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 19:** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో చత్రపతి శివాజీ జన్మదినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ శివాజీ భారతదేశ యోధులలో గొప్ప వారని, మొగలు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందూ, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని, ఇతని ధైర్య సాహసాలు, వ్యూహాత్మక ప్రతిభ, స్త్రీల పట్ల గౌరవం కీర్తించదగినవని, భారతదేశ చరిత్రలో ఇతని పేరు చిరస్థాయిగా నిలపడం జరిగిందని, ఇతనిని భారత నావికాదళ పితామహుడని పిలుస్తారని, అతని ధైర్య సాహసాలు మీరు కూడా అలవర్చుకోవాలని విద్యార్థులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 19 :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ చొప్పదండి మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణ కోసం17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప యోధుడని, మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడని, 27 ఏళ్ళపాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రుభయంకరుడిగా, హైందవజాతి రక్షనే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు ఉన్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు ఎండుతున్న పంటలు

## నక్క వాగులోకి నీరు విడుదల చేయాలని ఆ ప్రాంత రైతులు

**అస్త్రం ప్రతినిధి :** ముస్తాబాద్ మండలంలో గన్నెవారిపల్లి. నర్సింలతండా. సేవాలాల్ తండా. మామిళ్ళపల్లి గ్రామాల రైతుల పంట పొలాలు వందలాది ఎకరాల సాగు చేసుకున్న పంట పొలాలు ఎండిపోతున్నాయి భూగర్భ జలాలు అడగడంతో వేసుకున్న బోర్లు ఎత్తిపోవడంతో వరి పైర్లకు నీరందక ఎండుతున్నాయి సుమారు 200 ఎకరాల వరి పంట నష్టం వాటిల్లిందని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేయి ఫీట్లు బోరు వేసిన చుక్కనీరు పడలేదని అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే మధ్యలోనే పంట ఎండడంతో కన్నీరు మున్నీరు అవుతున్నరు గత ప్రభుత్వంలో మల్లన్న సాగర్ కాల్వ ద్వారా నక్క వాగులోకి నీరు విడుదల చేశారని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో నక్క వాగులో పుష్కలంగా నీరు ఉండడంతో సాగు చేసుకున్నామని చివరికి భూగర్భ జలాలు అడుగంటడంతో ఎండలు దంచి కొట్టడంతో వేసుకున్న వరి పంట ఎండుతుందని వెంటనే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పందించి మల్లన్న సాగర్ నుండి



నక్క వాగులోకి నీరు విడుదల చేస్తే పంటల పండుతాయని రైతులు కలిసి మల్లన్న సాగర్ ఏఈ డిఈ అధికారులను కలిసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా నక్క వాగులోకి నీరు విడుదల చేస్తే కాస్తయినా పంటలు పండుతాయి అని లేకుంటే వేలాది ఎకరాలు ఎండుతాయని ఆ ప్రాంత రైతులు తెలిపారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**అస్త్రం ప్రతినిధి వేములవాడ,:** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డార్మెట్రీ, తరగతి గదులు, మెనూ చార్ట్ పరిశీలించి, ఆహార పదార్థాలను సిద్ధం చేస్తుండగా, నాణ్యతను పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తయింది అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారుఅనంతరం శాత్రాజుపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల, అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనుమతి పత్రాలతో ఇసుక తరలించాలిప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను



ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ స్టాల్ ముందు బీఆర్ఎస్ నేతల ఆందోళన.. తెరిపించిన టీస్టాల్

## అభిమానాన్ని సైతం ఓర్వలేని వ్యవస్థలో అధికారులు ఉండడం సిగ్గుచేటని మండిపడ్డ రామ్మోహన్

## బత్తుల శ్రీనివాస్ టీ స్టాల్ దగ్గరికి వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించి మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు



అస్త్రం ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద గత నాలుగేళ్లుగా 'కేటీఆర్ టీ స్టాల్' నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. కేటీఆర్ పై అభిమానంతో హోటల్ బోర్డుపై కేటీఆర్ ఫొటో పెట్టుకున్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ హోటల్ను మూసేయించారు. అసలు ఆ టీ స్టాల్కు ట్రేడ్ లైసెన్స్ ఉందా,లేకుంటే హోటల్ను సీజ్ చేయండి అంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది టీ స్టాల్ను మూసివేయించారు.

**బీఆర్ఎస్ నేతల ఆందోళన..**



అభిమానాన్ని సైతం ఓర్వలేని వ్యవస్థలో అధికారులు ఉండడం సిగ్గుచేటని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ్మోహన్ మండిపడ్డారు.టీ స్టాల్ యజమాని బత్తుల శ్రీనివాస్ ను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల మీద అధికారులు తమ ప్రతాపాన్ని చూపడం మంచిది కాదని, కేటీఆర్ పేరు ఉంటేనే షాపులు బంజేస్తున్న కలెక్టర్,కేటీఆర్ కట్టించిన కలెక్టరేట్ లో ఎలా కూర్చుంటరంటూ ప్రశ్నించారు. మెడికల్ కాలేజి,నర్సింగ్ కాలేజి,ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్,డబుల్ రోడ్లు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేసిన వ్యక్తి కేటీఆర్ అని అన్నారు. అలాంటి కేటీఆర్ పేరును చరిత్ర పుటాల్లో నుంచి చేరిపేయడం మీ తరం కాదని.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి కేటీఆర్ అని అన్నారు ఇలాంటి చర్యలు మరోసారి పునరావృతం అయితే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాడుతాం,చిరు వ్యాపారులకు అండగా ఉంటామని అన్నారు.

# కమ్యూనిస్టు శ్రేణులు నరేందర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి: సిపిఐ

**అస్త్రం ప్రతినిధి కరీంనగర్:** సిపిఐ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మెదక్, కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించేందుకు కమ్యూనిస్టు శ్రేణులు పనిచేయాలని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐనగర కార్యదర్శికసిరెడ్డిసురేందర్ రెడ్డిలిమాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన నరేందర్ రెడ్డి ట్యూషన్ టీచర్ నుండి విద్యావ్యవస్థలను నెలకొల్పే స్థాయికి ఎదగాడంటే తన యొక్క ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి ఈరోజు ఉత్తర తెలంగాణలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించాడని అన్నారు. నరేందర్ రెడ్డి ని గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకై అహర్నిశలు పాటుపడతాడని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ల విడుదలకై కృషి చేస్తారని, న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేస్తారని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వంతో మాట్లాడి నూతన నియమానకాలకై ప్రయత్నించే వ్యక్తి అని వారు అన్నారు. నరేందర్ రెడ్డి గెలవడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం పాటుపడతారని వారు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో నూతన ఒరవడి



సృష్టించదానికి కుల మతాలకతీతంగా సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని ఉద్యోగ అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం సమాజసేవకుడిగా అన్ని వేళల్లో అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కృషి చేస్తాడని అందరికీ అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్న బిజెపి పాలకులు దేశంలో ఖాళీగా ఉన్న కోట్ల ఉద్యోగాలను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలం చెందారని దేశంలో నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారని, ఉత్తర తెలంగాణలో త్రిబుల్ ఐటీ, ఐఐఎం,నవోదయ, సైనిక్ లాంటి విద్యాసంస్థల ను తీసుకురావడంలో ఘోరంగా విఫలం చెందాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరుద్యోగ సమస్యలు పట్టించుకోని బిజెపిని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజుగౌడ్ ,న్యాల పట్ల రాజుగౌడ్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

6
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
గురువారం 20 -2-2025

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

## రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నద్ధత పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల.:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మొత్తం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు మరోసారి వినియోగించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని, మనకు అవసరమైన వసతుల ఇండెంట్ పక్కగా నమోదు చేయాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు, గని బ్యాగులు వేయింగ్ యంత్రాలు, తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు వినియోగించుకునేందుకు వీలుగా ఎంత మన దగ్గర అందుబాటులో ఎన్ని ఉన్నాయో నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యాసంగి కోతలకు ముందే హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి సమగ్ర కోతల ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.దాన్యం కేంద్రముల వద్ద అవసరమైన అన్ని వసతులు పకడ్బందీగా ఉండేలా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న మిల్లర్ల బిల్డింగ్ కెపాసిటీ పెంచాలని, మిల్లింగ్ సామర్థ్యం మేరకు జరగాలని , నిర్దేశిత సమయంలో భారత ఆహార సంస్థకు సరఫరా పూర్తి చేయాలని, ప్రతిరోజు కనీసం 16 గంటల వరకు మిల్లింగ్ జరిగేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఉన్న స్టాక్ ను తనిఖీ చేయాలని, అక్రమ దాన్యం రవాణాను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రైస్ మిల్లర్ బ్యాంక్ గ్యారెంటీ సమర్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. 2022-23 రబీ రైస్ వేలం వేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ ఎస్ డెలివరీ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై అధికారులు రజిత, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా నరేందర్ రెడ్డికే పట్టంగట్టాలి

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు..ఆల్ బీసీ మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ శుకురొద్దీన్...



అస్త్రం ప్రతినిధి:ఇల్లంటకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికే అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు..ఆల్ బీసీ మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్%ఏశీష్ట్రం% శుకురొద్దిన్ పార్టీశ్రేణులకు,పట్టభద్రులకు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి తరపున మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పరిచయం అవసరం లేని వ్యక్తి అని, కష్టపడి ఎదిగిన ఆయన విద్యారంగానికి అందించిన సేవలు మరువలేనివి యన్నారు. విద్యాసంస్థలను స్థాపించిన నరేదంర్ రెడ్డి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. విద్యారంగ సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలను తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతో పట్టభద్రుల సమస్యలను తీర్చగలుగుతారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నరేందర్ రెడ్డిని గెలుపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపైననే ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ శుకొరొద్దిన్ గుర్తు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే విషయంలో పట్టభద్రులు ఆత్మపరిశీలన చేసుకోని గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని పట్టభద్రులు గుర్తించుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనపై నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన బాధ్యత విద్యావంతులైన నిరుద్యోగులు, పట్టభద్రులపైన ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఎన్నో మంచి పనులు చేసిందని, రెండు లక్షల రుణమాఫీని 90 శాతం మందికి వర్తింపజేసిందని, గెలుపు కోసం కసిగా పని చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడే గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టి.జీవన్ రెడ్డిని గెలిపించుకున్నామని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మని కాంగ్రెస్ శ్రేణులంతా కసిగా పని చేసి అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతరాణి అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జమల్ . సురేందర్ రెడ్డి.ప్రసాద్.మచ్చ రాజేశం .మహమ్మద్ రఫీ .బాలన్న.తాట్ల వీరేశం.తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్



**మఠంపల్లి, ఫిబ్రవరి 19 అస్త్రం న్యూస్ :** అసమాన కులవ్యవస్థలో బంధీ ఐన ప్రజలను చేరదీసి ఓదార్పు కల్పించి మనమంతా ఒక్కటేనని జాతీయభావన కల్పించిన మహెూన్నత వ్యక్తి ఛత్రపతి శివాజి మహారాజ్ అని బి జె పి మఠంపల్లి మండల అధ్యక్షులు వెంకట శివ అన్నారు. సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లోని ప్రధాన రహదారి పై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు.శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్ర లోని కున్బి కాపు వ్యవసాయ కులం (ఓ బి సి )లో పుట్టిన శివాజీ ఏ సింహాసన వారసత్వం లేకుండా స్వశక్తి తో ఒక రాజ్యాన్ని స్థాపించిన శివాజీ జీవితం ప్రజాస్వామ్య దేశంలో బ్రతుకుతున్న బహుజనులకు వీపు మీద ఒక చరుపులాంటిదని అన్నారు. కావున బి సి లు ఈఅగ్రవర్ణ కుట్రల్ని గ్రహించి ఈదేశంలో తొలిసారిగా 50 శాతం రిజర్వేషన్స్ కల్పించిన శివాజీ మనువడైన ఛత్రపతి సాహుమహారాజ్ ఇచ్చిన ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సతీష్, మురళి, నాగునాయక్, శంకర్, నాగరాజు, కాంతారావు, సైదులు, తుంగం వీరయ్య, అమరయ్య, శంకర్, బద్రి, భీముడు పాల్గొన్నారు.

# మఠంపల్లి లో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి...



**మఠంపల్లి, ఫిబ్రవరి 19, అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మఠంపల్లి మీదుగా పాలెం, నక్కగూడెం, చింత్రియాల వరకు ప్రస్తుతం కూలీలను తరలించే వాహనాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం సాయంత్రం సమయాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, స్కూల్ బస్సులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు విద్యార్థులు తెలుపుతున్నారు.గ్రామం లో అంతర్గత రోడ్లు ఇరుకుగా ఉండటం, కూలీల ఆటోలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు తలేత్తుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.ఉదయం, సాయంత్రం వేళల్లో రాకపోకలు అధికంగా ఉండటం తో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి.మఠంపల్లి - హుజుర్ నగర్ ప్రధాన రహదారి ప్రక్కనే భారీ వాహనాలు నిలపడంతో మరింత సమస్యలు ఏర్పడుతున్నాయి. చేపల మార్కెట్ చౌరస్తా, పాలెం కూడలి వద్ద నిత్యం అవస్థలుపడుతున్నారు. ఆటోలు పార్కింగ్, కూలీల ఆటోలు లారీలతో ట్రాఫిక్ పద్మావ్యూహం లో ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు నరకం అనుభవిస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .సాయంత్రం 5 గంటల నుండి ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీస్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనే విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. రోడ్డు వెంబడి భారీ వాహనాలు నిలపకుండా చర్యలు అవసరం ఉంది. గవర్నమెంట్ హాస్పిటల్, అంజలి పురం కూడలి వద్ద లారీలు నిలపడం పై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం పోలీస్ అధికారులు తగిన చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# డంపు చేసిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు..

**అస్త్రం ప్రతినిధి :** ముస్తాబాద్ మండలానికి చెందిన ఆనరాశి శేఖర్,గంధ సత్యనారాయణ లు గ్రామాలలో తిరుగుతూ పిడిఎస్ రైస్ సేకరించి అధిక ధరకు డొక్క ప్రవీణ్ కు అమ్ముటకు మొర్రయిపల్లి శివారు లో డంప్ చేసిన12 కింటల్లా పిడిఎస్ రేషన్ ను, వాటిని తరలించిన ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మెనుఫెస్టో హామీల అమలులో విఫలం

## బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్




**అస్త్రం ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది. అయ్యా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు 420 హామీలు చెప్పి గద్దెనెక్కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలక్షన్లో హామీ ఇచ్చిన విధంగా వృద్ధులకు 4000 పెన్షన్ మరియు మహిళలకు 2500 పెన్షన్ 500 రూపాయలు వరికి బోనస్ యువతులకు స్కూటీలు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదు అని రైతు భరోసా ఎక్కడ పోయాయి అని ఏడాది గడుస్తున్న వాటి ఉసే ఎత్తడం లేదని . విద్యార్థుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయం చేస్తుందని . గురుకులాలను పట్టించుకున్న నాథుడు కరువయ్యారు అని ఆయన మండి పడ్డారు. వీటన్నిటిని ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ఎస్ ఎప్పటికప్పుడు నిలదీస్తు ఉంటే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అని. అవన్నీ ఆలోచనలు మానుకొని ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని డిమాండ్ చేయడం జరిగింది ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చిన పథకాలు అమలయ్యేదాకా ప్రజల పక్షాన పోరాడతామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనిల్, శ్రీకాంత్, వెంకటేష్, రాజు, అక్రమ్ ,లక్ష్మణ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా బి జె పి అధ్యక్షురాలుకి శుభాకాంక్షలు



**మఠంపల్లి, ఫిబ్రవరి 19,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నిక కావడంతో బుధవారం మఠంపల్లి మండలానికి చెందిన బి జె పి సీనియర్ నాయకులు శ్రీలత రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పతల్ల పుల్లయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు దుండిగల ఎల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు సంపతి ఆదినారాయణ యాదవ్, మండల దళితమోర్చా అధ్యక్షులు ఆరాల సైదులు ఉన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com



# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని రాజీవ్ కాలనీ లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కొవ్వూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు సలాది సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మొదటిగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిక్కి నాగేంద్ర ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం ధర్మస్థాపన కోసం ఎంతో పోరాటం చేశారని ఎంతోమందికి సూక్తిదాయకమైన వ్యక్తి అని శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు మంచితనం ధర్మస్థాపనకే అతను చేసిన పోరాటం ఎంతో మందికి ఆదర్శం అని రాజీవ్ నగర్ కాలనీ ని పేరుని చత్రపతి శివాజీ మహారాజ్ నగరంగా భవిష్యత్తులో అధికారికంగా ప్రకటించడం కోసం కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ కర్యవహ్ గోవర్ధన శ్రీనివాస్మూర్తి , మండల అధ్యక్షులు సలాది సందీప్, చెరుకూరి సాయిరాజ్ , పోణంగి పవన్, తురగ విజయ భాస్కర్ , గోపిసెట్టి శివ కృష్ణ , గెల్ల కేశవ, కొండపల్లి రత్న సాయి , ఎర్ర సుధాకర్, ఆర్ఎస్ఎస్ సభ్యులు గోలింగాచారి, గూడపాటి శ్రీ హరి గ, అడ్డూరి సత్యనారయణ రవిఛత్రపతి మహారాజ్ యువ సేన సభ్యులు అర్జిల్లి శ్రీనివాస్, ఇంధన శ్రీనివాస్, ఉప్పాడ కిషోర్ పాల్గొన్నారు.

# మా రహదారి నీ బాగుచెయ్యండి

## ఎన్ని సార్లు మొత్తుకున్నా

## స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు.



**కొయ్యురు : అస్త్రం ప్రతినిధి :** రహదారులు శిధిరమైపోవడంతో ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులకు చెప్పిన స్పందించడం లేదని ఈ ప్రాంతీయులు ఆవేదన వ్యక్తం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రహదారులు ముఖ్యమని ప్రభుత్వం ప్రజాప్రతినిధులు అధికారులు రహదారుల నిర్మాణంలో నిర్లక్ష్యం చూపడం వల్ల మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రాంత గిరిజనులు విచారాన్ని వ్యక్తపరిచారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, కొమ్మిక, కంతారం, బాలారం, బకులూరు, ఆడాకుల, ఆర్ కొత్తూరు 6 పంచాయితీల గ్రామాల ప్రజలు నిరంతరం ప్రయాణం చేసే రహదారి నాణ్యమైన నిర్మాణం లేకపోవడంతో వర్షాలు కురవడం వలన శిధిలావస్థకు చేరిందని. ఈ రహదారి బొర్రంపేట, గింజర్తి గ్రామాల నడుమ ఉందని. గత ఐదేళ్ల నుంచి అనేక రూపాల్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తెలియజేసినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల స్పందన శూన్యమని సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు మండల కేంద్రానికి 6 పంచాయితీల ప్రజలు ఇదే రహదారి గుండా ప్రయాణం చేస్తుంటారని, రహదారి పాడవడంతో ప్రజలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, ఈ రహదారిని బాగుచేయాలని అర్జున్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎ.కోడూరు, కె.కోటపాడు పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





కే కోటపాడు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : ఎ.కోడూరు, కె.కోటపాడు పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను సూచనలు చేశారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలనునిరోధించేందుకు, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎ.కోడూరుకె.కోటపాడుస్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.పైడపు నాయుడు, ఎ.కోడూరు ఎస్సై డి.లక్ష్మీనారాయణ, కె.కోటపాడు ఎస్సై ఆర్.ధనుంజయ్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేరా బత్తుల గెలుపు కోరుతూ ప్రచారం

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఉభయగోదావరి జిల్లాల పట్టుబద్రుల శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబుత్తుల రాజశేఖర్ విజయం కొరకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడివెంకటేశ్వరరావు కూటమి నాయకులు బుధవారం చాగల్లు మండలంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. చాగల్లు మండలంలో చాగల్లు, నందిగంపాడు, ఊనగట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు, ఎంపీడీవో, ఎమ్మార్వో, జూనియర్ కాలేజీలు సచివాలయం సొసైటీ ఉద్యోగస్తులను కలిసి కరపత్రం అందజేసి సీరియల్ నెంబర్ ఒకటిపై మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులకు, పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో చాగల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్లశ్రీరామ్ చౌదరి నియోజవర్గం పరిశీలకులు గొర్రెల శ్రీధర్ ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ కోట్ని బాలాజీ నెలటురు గ్రామ తెలుగుదేశం నాయకులు తాళ్లూరి ప్రసాద్ , ఈడుపుగంటీ సుబ్బారావు , బ్రాహ్మణగూడెం తెలుగుదేశం నాయకులు గారపాటి శ్రీను ఉనగట్ల తెలుగుదేశం నాయకులు బొల్లిన శివ నాగేంద్ర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాజీ జన్మదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ



**చోడవరం అస్త్రం ప్రతినిధి:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని చోడవరం మండలం భోగాపురం గ్రామానికి చెందిన సంఘ సభ్యులు చోడవరం సుగర్ ఫ్యాక్టరీ మెయిన్ గేటు దగ్గిర బాట సారులకు, రైతులకు కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగాఫ్యాక్టరీ కార్మిక నాయకుడు భాస్కర రావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ నిజాయతీని , పరాక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షుడు రాపేటి హేమంత్, కార్యవర్గం కరణం పైడిరాజు , ఆవుపాటి సాయి కుమార్ , వంకాయల సాయి తేజ్ ,పిల్లల నాగరాజు,అల్ల గణేష్,శేఖర్ , పాము నాయుడు హిందూ నగారా ప్రతినిధి దాడి లోకేశ్వర రావు పాల్గొన్నారు.

# సత శాతం ఉత్తీర్ణత కృషి చేయాలి

## ఎంపీడీవో హేమ సుందర్



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** ఈ ఏడాది జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో సతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీవో బి హేమ సుందర్ సూచించారు. బుధవారం సిరి కాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు మండల స్థాయి విద్యాశాఖ అధికారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మండలంలో సత శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో గుర్తింపు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయడం జరుగుతుందని అదేవిధంగా 10వ తరగతి పరీక్షల్లో సతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. మండల విద్యాశాఖ అధికారులు బొంజు బాబు, బి.వి.రమణలు మాట్లాడుతూ, ఏడాది మండలంలో 472 పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యారని వీరంతా ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులను ఆదేశిస్తూ చదివి తీసుకుంటున్నామన్నారు. మండలంలో పదవ తరగతి పరీక్షల ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 20-2-2025

# చేపట్టిన పారిశుద్ధ్య పనులు

**అస్త్రం ఎఫెక్ట్**

**చోడవరం అస్త్రం ప్రతినిధి:** చోడవరం ప్రధాన రహదారిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. పేరులోనే వరం ఊరంతా దోమలమయం అంటూ బుధవారం అస్త్రం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మండల అభివృద్ధి అధికారి స్పందించారు. చోడవరం ప్రధాన రహదారుల పై ఏరులై పారుతున్న మురుగునీరు, వ్యర్థాలను తక్షణమే తొలగించాలంటూ ప్రజా సంఘాలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ అభ్యర్థన మేరకు మండల అభివృద్ధి అధికారి ఆదేశించారు.రత్నం రెస్టారెంట్ సంజీవని ఆసుపత్రి ల నుండి వెలువడుతున్న మురుగునీరు ఆసుపత్రి వ్యర్థాలు ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తున్నాయంటూ మహిళా ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సమస్యపై అస్త్రం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన స్థానిక ఎం.పి.డి.ఓ పి.వి.జే ఆంజనేయులు ఆధ్వర్యంలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రధాన రహదారిలో గల యాక్సిస్ బ్యాంక్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు మురుగునీటి వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులచే తొలగింప చేశారు. పబ్లిక్ శానిటేషన్ కు భంగం కలగకుండా తాత్కాలిక చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారి జనావాసాలలో గల పేరొందిన రెస్టారెంట్లు, ప్రైవేటు ఆసుపత్రులు విడుదల




చేస్తున్న మురుగునీరు, ఆసుపత్రి వ్యర్థాలు ప్రజారోగ్యానికి భంగం కలిగించేవిగా ఉన్నాయని వీటిపై శాశ్వత ప్రాతిపదికగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాల్సిందిగా మహిళ ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



## తాగునీటి కష్టాలు ఎండుతున్న గిరిజనుల గొంతులు

### దాహోమో రామచంద్ర అంటున్నా గిరిజనం.

### స్పందించని నేతలు చలించని అధికారులు

**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లో గిరిజనుల త్రాగునీటి కష్టాలతో తల దిల్లుతున్నారు. దాహమో రామచంద్ర అంటున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు సైతం స్పందించకపోవడం గమనార్హం. గిరిజన గ్రామాలతో ఏర్పడిన ఏకైక గిరిజన జిల్లా అల్లూరి సీతారామరాజు (జిల్లా )గిరిజనులకు జిల్లా వచ్చిన త్రాగునీటి కష్టాలు తీరింది లేదు, గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పడిన సంస్థ ఐటీడీఏ,గిరిజన ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటు చేసి నేటికీ 60 సంవత్సరాలు అయినా గిరిజనుల సమస్యలు పరిష్కారం కావడం లేదు,నేడు జిల్లా వచ్చిన అదే తీరిగా గిరిజనులు సమస్యలతో సతమతమవుతున్నారు.ఎప్పుడు ఏదో ఒక సమస్యతో పత్రికల్లో కథనాలు ప్రచురితమైన అధికారులు తూతూ మంత్రంగా స్పందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు లేకపోలేదు. అనంతగిరి మండలం రొంబిల్లి పంచాయితీ కొండ శిఖర గ్రామ మైన భూరిగకి తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు గ్రామంలో సాగునీటి సౌకర్యం లేక దూరంగా ఉన్న కొండవాగు నుంచి ఊట నీటినితెచ్చుకుంటున్నమన్నారు.ఈ మేరకు మహిళలు బుధవారం మోకాళ్లపై కూర్చుని బిందెలు పట్టుకొని వినూత్న నిరాశన తెలిపారు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని కలెక్టర్ కి నీర్వండి అంటూ నినాదాలు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని తెనుగుపూడి దళిత సేవా సంఘం సభ్యులు మరోసారి తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ముప్పిన అప్పారావు తండ్రి జవాలు చనిపోయాడు.ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆసరా కోసం ఎదురుచూస్తున్న తరుణంలో దళిత సేవా సంఘం సభ్యులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా దళిత సేవా సంఘం పనిచేస్తుందని తెలిపారు. గ్రామంలో 47 దళిత కుటుంబాలు ఉండగా అందులో ఇప్పటివరకు 12 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు సంఘ సభ్యులు తెలిపారు.

## దేవరాపల్లిలో క్లీన్ అండ్ గ్రీన్



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేవరాపల్లి మేజర్ పంచాయతీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరాపల్లి మేజర్ పంచాయతీలోని ఈతపేట ప్రాంతంలో డ్రైనేజీ సమీక్ష ఎక్కువగా ఉండడాన్ని గుర్తించారు. ఈ మేరకు ఎంపీడీవో ఎం. వి సువర్ణ రాజు, పంచాయతీ ఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ ఈవో కె . సుధాకర్ బాబు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్ ఈతపేట పరిసరాలలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను తీసుకువెళ్లి డ్రైనేజీలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు .

# మార్చి 4న ధర్నాలు జయప్రదం చేయండి

### వామన మూర్తి పిలుపు

**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** ఈ నెల 24 నుండి జరుగు శాసనసభ సమావేశాల్లో ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు ఎన్నికలలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 4న రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్స్ %డ% మోటార్ కార్మికులు నిరసన ధర్నాలు చేసి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించండి ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ %డ%వర్కర్స్ ఫెడరేషన(ఏఐటీయూసీ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చోడవరం బస్ స్టాప్ వద్ద సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు చేస్తామని, చదువుతున్న డ్రైవర్ల పిల్లలకు స్కాలర్ షిప్ మంజూరు చేస్తామని డ్రైవర్లకు ప్రమాద మరియు వ్యక్తిగతచంద్రన్న బీమా పాలసీ 5 లక్షలునుంచి 10లక్షల రూపాయలు అమలు చేస్తామని టాటా మ్యాజిక్ వ్యానులు కార్లు జీపులకు రోడ్ టాక్స్ గ్రీన్ టాక్స్ లేబర్ టాక్స్ తగ్గిస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఒక్క హామీ కూడా ఈరోజు వరకు అమలు చేయలేదన్నారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇచ్చిఆదుకోవాలని ,




జీవో నెంబర్ 21, 31 ను తక్షణమే రద్దు చేయాలనీ, అనకాపల్లి లో ఆటోలుకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు అలాగే ఆటో ఎఫ్ సి లు ప్రైవేట్ వ్యక్తులు కు యిచ్చే ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమం లో సంఘం నాయకులు పెదిరెడ్ల నాగేశ్వారరావు, కరణం చిరంజీవి, మడిశ శ్రీను, మల్లి బాబు, తాతారావు, డొంక సింహ చలం నాయుడు, పెంటరావు, కృష్ణ, అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ నేతలకు అభినందించిన పాచి పెంట

అరకు వేలి అస్త్రం ప్రతినిధి: అరకు వేలి నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ విభాగం నేతలు వెంగడ నీలకంఠం,రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ తెల్లగంజి సోమేశ్వరరావు, రెండవసారిగా రాష్ట్ర కోఆర్డినేటర్ సెంబీ ధర్మన్న,రాష్ట్ర కన్వీనర్ సమ్మరెడ్డి బంగారు రాజు,అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్పర్సన్ నూతనముగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు పూల బొకేతో పుష్పగుచ్ఛము అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారి!ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారా ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకుంటూ గిరిజన ప్రాంతంలో గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు కొరకు పోరాటం చేయాలని అదేవిధంగా నిరంతరం శ్రమించి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పదవులు పొందుతూ గుర్తింపు రాణించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మాకు ఇచ్చిన పదవులను బాధ్యతలను తూచా తప్పకుండా న్యాయం చేయడానికి సాయ శక్తులు కృషి చేస్తామని, ఎల్లప్పుడూ గిరిజన ప్రాంత సమస్యల కోసం పోరాటం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారా దిశగా గిరిజన హక్కుల కోసం చట్టాల కోసం పోరాడుతామని కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాచి పెంట చిన్నస్వామి కిల్లో జగన్నాథం సాకేరి రామనాయుడు బురిడీ దుక్కు కోర్ర మిధుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్య రాకుండా చూడండి

### జనసేన మండల ఉపాధ్యక్షులు భత్తుల సిద్ధార్థ్ మార్క్.



**జీ.కె వీధి అస్త్రం ప్రతినిధి :** గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జనసేన మండల ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పంచాయతీ గ్రామాలలో చలికాలం పోయి ఎండాకాలం వస్తుందని, గ్రామలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, ఎండలు తీవ్ర రూపం సమయం లో నీటి సమస్య అధికముగా ఉంటుందికనుక పంచాయతీ గ్రామాలలో అధికముగా గిరిజనులంతా వర్షపు నీటి మీదే ఆధారపడుతున్నారు.గవర్నమెంట్ ఇచ్చే గ్రావిటీ పథకాలు జే.జే.ఎం ద్వారా పెట్టినా గ్రామ కుళాయిలు ఇవన్నీ వర్షపు నీటితో పారే కాలువాలతో ఏర్పాటు చేసినవే కావడంతో ఎండలు అధికమయ్యే కొద్ది పారె కాలువలు ఊటలు ఎండిపోయి ఏజెన్సీ ప్రాంతంలో నీటి కొరకు ఆదివాసులు చాల ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఎండాలు ఎక్కువ అవుతున్నాయి కావున మండల అధికారి సర్వ తీసుకోవాలని గ్రామాలలో పాడై పోయిఉన్నా చేతి బోరు ను తక్షణమే బాగుచేయించే చర్యలు తక్షనమే జీ.కె వీధి మండలంలోని ప్రతి గ్రామానికి వీధి దీపాలు ఏర్పాటు చెయ్యాలని ఆయన కోరారు. పంచాయతీలోని చిన్నచిన్న సమస్యలు కార్యదర్శులు చూడాలని కోరారు. పంచాయతీల్లోని అనేక సమస్యలు ఎన్నిసార్లు ప్రస్తావించినా కొన్ని పంచాయితీలలో కార్యదర్శులు చేయట్లేదని ఆయన అన్నారు.ఎందుకు అంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకొని తమ పనులు సక్రమముగా నిర్వర్తించాలని అధికారులకు జీ.కె వీధి మండల జనసేన ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్ తెలిపారు.

## ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మృతి

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విశాల చాయలు అలుముకున్నాయి. కొయ్యూరు మండలం బాలారం జడ్పీ ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న తుచ్చ దేవుడు బుధవారం మృతి చెందారు. పెదమాకరం గ్రామానికి చెందిన దేవుడు గత కొన్ని రోజులుగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన బుధవారం తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబం శోక సముద్రంతో నిండిపోయింది. ఆయన మృతికి ఎంఈఓ ఎల్. రాంబాబు, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ పలువురు ఉపాధ్యాయులు తీవ్ర సంతాపం తెలిపారు.



9

సామాన్యుడి ఆయుధం

ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం 20 -2-2025

# ఆధునిక యుగంలో ఆగని అగచాట్లు

**అత్యవసర పరిస్థితుల్లో తప్పని డోలిమోతలు**

**గిరిజనుల డోలి కష్టాలు తీరేదెన్నాడో !**

**108 వాహనం గిరి గ్రామాలకు ఆమడం దూరం.**

**చోద్యం చూస్తున్న అధికారులు,**

**స్పందించని ప్రజాప్రతినిధులు.**



**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** అరచేతిలో ప్రపంచ సమాచారాన్ని తెలుసుకుంటూ అనుకున్న చోటుకు ఆగమేగాల మీద తరలి వెళ్లే నేటి యుగంలో గిరిజనుల అగచాట్లకు అడ్డుకట్ట పడడం లేదనడానికి నిదర్శనాలు అత్యవసర పరిస్థితి వచ్చిందంటే వారిని ఆసుపత్రికి తరలించాలంటే అష్ట కష్టాలు పడుతూ కొండ కోనల్లో కాలిబాటన కిలోమీటర్ల దూరంనడిచి రహదారి వద్దకు తీసుకు వస్తే కానీ వైద్య కేంద్రానికి వెళ్లలేని పరిస్థితి నేటికీ కాలిబాటన నడిచి రావడం ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు గాల్లో కలవాల్సిందే అంటే ఎంత దయనీయ పరిస్థితుల్లో గిరిజనులు అల్లాడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో నేటికీ రోడ్లు లేని గ్రామాలు చాలానే ఉన్నాయి,గిరి గ్రామాలకు రహదారి సౌకర్యం లేక గిరిజనులకు డోలిమోత కష్టాలు తప్పడం లేదు, సాక్షత్తు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రెండు నెలల ముందు గిరిజన ప్రాంతంలో పర్యటించి అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి గిరిజనుల డోలి కష్టాలు తీరుస్తాము అంటూ హామీ ఇచ్చి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన సైతం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. పవన్ కళ్యాణ్ వచ్చి ఎన్నాళ్లు కాలేదు అనంతగిరి మండల పరిధి గ్రామాలలో డోలి మోతలకు అడ్డు కట్ట పడలేదు నేటికీ డోలిమోతలు కొనసాగుతునే ఉన్నాయి. తాజాగా మరో డోలి మోత సంఘటన వెలుగులో వచ్చింది, అల్లూరి జిల్లా అనంతగిరి మండలం, కివర్ల పంచాయతీ, నక్కులమామిడి గ్రామానికి చెందిన వంతల సింగురు, కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. బుధవారం అనారోగ్యం తీవ్రతరం అవ్వటం తో గ్రామానికి 108వాహనం రావటానికి రహదారి లేక డోలికట్టి సింగురును నక్కలమామిడి నుండి పందిరిమామిడి వరకు 5కిలోమీటర్ల మేర కుటుంబ సభ్యులు మోసుకొని వచ్చారు. అక్కడ నుండి స్థానిక ఆసుపత్రి తరలించారు. జిల్లా వచ్చినా గిరిజనులకు డోలి కష్టాలు ఎప్పుడు తిరునో! ఉప ముఖ్యమంత్రి హామీలు అమలు జరిగేనా! గిరిజన గ్రామాల్లో రహదారులు నిర్మాణం జరిగేనా! అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా వైద్యం అందే నా అనే ప్రశ్నలు కొనసాగుతూనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానం చెబుతుందా లేక గత ప్రభుత్వంలో హామీలకే పరిమితం అవుతుందా అన్నది వేచి చూడాల్సిందే.



# మరమ్మత్తులు సరే పునర్నిర్మానం చేయరా

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** గుంతలు పూడ్చి మరమ్మతులు చేపడుతున్నారు సరే కానీ శిథిలావస్థకు చేరిన రహదారులు పునర్ నిర్మించరా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారులు గుంతలు పడి, ప్రయాణ యోగ్యం లేక ప్రమాదాలు జరుగుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రోడ్ల మరమ్మత్తులను చేపడుతామని ఇచ్చిన హామీల్లో భాగంగా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపడుతున్నారు. గోతులు ఏర్పడినచోట్ల గోతులు గూర్చి ప్యాచ్ వర్క్ లు చేస్తున్నారు. కానీ కొన్నిచోట్ల రహదారులు పూర్తిగా శిథిలమై రాళ్లు తేలిపోతున్న పట్టించుకోవడంలేదని విమర్శలు లేకపోలేదు. ఇటీవల కాలంలో అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని వరాహపురం నుండి తుని వలస మీదుగా విజయం రామరాజుపేటకు గల ఆర్ అండ్ బి రహదారిని అధికారులు మరమ్మత్తులు నిర్వహించారు. గోతులు పూడ్చి ప్యాచీలు వేశారు. కానీ ఇదే రహదారి శిథిలావస్థకు చేరిందని దీనిని పునర్నిర్మించకుంటే రహదారిపై ప్రయాణం కష్టంగా మారి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు పోయే పరిస్థితి లేకపోలేదని ఈ ప్రాంతీలు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారిని పునర్నిర్మించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# చిన్నారుల ప్రగతి మూలం అంగన్వాడి కేంద్రాలు

## ఎంఈఓ బొంజు బాబు



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** చిన్నారుల ప్రగతికి మూల స్తంభం లాంటివి అంగన్వాడి కేంద్రాలు అని మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు. బిబి రమణ లు అన్నారు. చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. 6రోజులు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాల్లో కార్యకర్తలకు పూర్తిస్థాయిలో శిక్షణ పొంది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు విద్యార్థుల ప్రగతికి మూలం అని వారికి ఆటపాటలతో విద్యా బోధన చేస్తే విద్యార్థులు మంచి ప్రగతి సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమమునకు మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు,బి వి రమణ, ఐసిడిఎస్ పిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డి ఆర్ పి, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రీస్కూల్ విద్య బలోపేతం చేయడం,కృత్యాదార బోధన అందించడం శారీరక అభివృద్ధి,మేధో అభివృద్ధి బాషా భివృద్ధి,నైతిక అభివృద్ధిని నేర్పించాలని ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేత్ర చికిత్స రోగులకు పళ్ళు రొట్టె పంపిణీ

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**పీసా కమిటీ ఉపాధ్యక్షులు పంతులు బాబు, కార్యదర్శులు శ్రీనివాస్**

**అల్లూరి జిల్లా పాడేరు అస్త్రం ప్రతినిధి :** అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ ఆస్పత్రిలో నేత్ర చికిత్స చేసుకొని ఆసుపత్రిలో వైద్య సేవలు తీసుకుంటున్న రోగులకు దొడ్డిపల్లి పీసా కమిటీ ఉపాధ్యక్షులు పంతులు బాబు కార్యదర్శి వెంకటేష్ కాడేలి ఉపాధ్యక్షులు మహేష్ కార్యదర్శి శ్రీనివాసరావు వంజంగి ఉపాధ్యక్షులు రమేష్ నాయుడు పళ్ళు రొట్టె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో వివిధ ప్రాంతాల నుండి వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నేత్ర చికిత్స చేసుకొని వైద్య సేవలు పొందుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీటీ ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం



**డుంబ్రిగుడ,అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికలతో ఏపీటీ ఎఫ్ అభ్యర్థి పాకాల పాటి రఘువర్మ,విజయాన్ని కాంక్షిస్తూ ఏపీటీ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోణంకి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుర్జయ్, జిల్లా కార్యదర్శి రామారావు, ఆధ్వర్యంలో డుంబ్రిగుడ మండలం లో ఉన్న జి టి డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ (బాయ్స్) కిల్లో గూడా జి టి డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ (గర్ల్స్ ) ఈ.ఎం.కిల్లో గూడా జి హెచ్ ఎస్ స్కూల్స్ కి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు .ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యాన్ని గుర్తించి శాసన మండలిలో ప్రాతినిధ్యం వహించడానికి కల్పించిన అవకాశాన్ని పాకాల పాటి రఘువర్మ లాంటి ఏపీటీఎఫ్ అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా సద్వినియోగం అవుతుందన్నారు. ఉపాధ్యాయులందరు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల కోసం ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం ఉపాధ్యాయులందరూ ఏపీటీ ఎఫ్ అభ్యర్థి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. డుంబ్రిగుడ మండల అధ్యక్షులు అగతమిడి బొబ్బిలి, మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కుల కోసం, ప్రభుత్వపాఠశాలల పరిరక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపీ టీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ మండల పరిధి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సరియా పల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి:** ముంచంగిపుట్టు మండలంలోని కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల బంగారు మెట్ట సచివాలయం పరిధిలోగల సర్వేపల్లి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా,డాక్టర్ రమేష్,డాక్టర్ శిరీష , ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ గ్రామంలో ముఖ్యంగా సాధారణ జ్వరాలు జలుబు దగ్గు చర్మవ్యాధులకు సంబంధించిన వ్యాధులతో సాధారణ జ్వరాలు 18 మంది కాగా అందులో ఆర్డిటి నలుగురికి చేయగా నెగిటివ్ వచ్చినదని, వాంతులతో ఇద్దరు బాధపడుతున్నారని, చర్మవ్యాధులు నలుగురు బాధపడుతుండగా పరీక్షలు చేసి వీరందరికీ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జమల్ భాష మాట్లాడుతూ రాబోయే మార్చి ఏప్రిల్ మే జూన్ జూలై మాసాలలో ప్రతి గ్రామంలో ప్రజలందరూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించమని మరిగించి నీరు త్రాగమని గ్రామంలో ప్రతి ఒక్కరు శుభ్రత పాటించమని ఏ ఒక్కరికి ఏ రకమైన వ్యాధులు వచ్చిన వెంటనే కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుర్ర హర్షిత్, కొర్ర వినయ్, కుర్ర విక్రాంతు, కొర్ర వసంత్, లకు కిలగడ పీహెచ్సీకి తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ నేడు రేపు సరియాపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు .ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది వాటర్ శాంపిల్స్ కలెక్షన్ చేయడం జరిగిందని స్థానిక ఎంపీడీవో వచ్చి ఆరోగ్య సూత్రాలు వివరించి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



**జి. మాడుగుల అస్త్రం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా జి జి.మాడుగుల మండలంలోని కుంబిడిసింగి పంచాయతీ గద్దెరాయిలో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయవాడ వాస్తవ్యులు తలశీల శివరామక్రిష్ణప్రసాద్, జగ్గదొర మురళి క్రిష్ణ విగ్రహాలను అందజేశారు. మూడు రోజులు అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధతో సీతా రామ లక్ష్మణ వీరాంజానేయ స్వామి వార్లను కొలిచారు. గ్రామ పెద్ద మున్సబు జగ్గందొర సూర్యనారాయణ, ఆలయకమిటీ జగ్గందొర హరిబాబు, గొల్లోరి కరుణానిధి, జగ్గందొర ప్రహ్లాద్, వంతాల లక్ష్మణ్ , గొల్లోరి ధయానిధి ఆద్వర్యంలో నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నసమారదన చేశారు. గ్రామస్తులు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులను పరిశీలించిన ఏసిపి

**కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి :** రెండవ రోజు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమానికి సమగ్ర శిక్ష ఏపీసీ స్వామి నాయుడు పరిశీలించారు. ఈ శిక్షణ లో ఉండే ఉపయోగాలు వివరిస్తూ విద్య శాఖ మహిళా శిశు అభివృద్ధి శాఖల మధ్య సమన్వయం తో పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ శిక్షణ తరగతులు ఎంత బాగా వినియోగించుకుంటే అంత బాగా పిల్లలకు కేంద్రం లో పూర్వ, ప్రాథమిక విద్య నేర్పించవచ్చు అని తెలియచేశారు.



సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
గురువారం 20-2-2025

# జిల్లాలో మామిడి తోట రైతుల కష్టాలు

## కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు

## పక్క రాష్ట్రంలో అమ్మకాలు

## పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు





అస్త్రం ప్రతినిధి :మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గల వ్యవసాయ మామిడి రైతులు కోనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోనీ బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల్లో మామిడి రైతులను ఆదుకోవాలని దళారుల నుండి మోసపోకుండా చూడాలని మామిడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పట్టింపులేని విధానాలతో బెల్లంపల్లి పట్టణంలో మామిడి కొనుగోలు కేంద్రం ఏర్పాటులో జాప్యం జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. మూడేళ్ల క్రితం స్థలం కేటాయించి రెండు షెడ్లు నిర్మించినప్పటికీ మామిడి పండ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకాక షెడ్లు నిరుపయోగంగామారాయి. బెల్లంపల్లి నియోజక వర్గంలోని బెల్లంపల్లి, నెన్నెల, తాండూర్, భీమిని, చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్, మామిడిగట్టు, కోటపల్లి, భీమారం, మంచిర్యాల నియోజక వర్గంలోని లక్షట్టిపేట హాజీపూర్ ,మండలాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి.హామీ ఇచ్చారు మరిచిపోయారు

మంచిర్యాల జిల్లాలో మామిడి పండ్ల కొనుగోలు కేంద్రం అందుబాటులో లేకపోవడంతో ఏటా జిల్లా రైతులు పక్కనే ఉన్న మహారాష్ట్రలోని నాగ్‌పూర్, చంద్రపూర్‌లల విక్రయిస్తున్నారు. ఈ తరుణంలో కొందరు మామిడి రైతులు దళారుల బారిన పడి మోసపోతున్నారు. బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్‌లో 2015లో అప్పటి రాష్ట్ర మార్కెటింగ్, శాఖ మంత్రి మామిడి మార్కెట్ యార్డును మంజూరు చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు పక్కనే గల ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించగా ప్రభుత్వం రూ. 1.26 కోట్లను మంజూరు చేసింది. దాదాపు 10వేల టన్నుల సామర్థ్యం గల రెండు కవర్ షెడ్లను మూడేళ్ల క్రితం నిర్మించారు. షెడ్లు నిర్మించినప్పటికీ అంతర్గత రోడ్లు నిర్మించలేదు. ఈ యార్డుకు అను బంధంగా కోల్డ్‌స్టోరేజీ ప్లాంటును ప్రభుత్వం మంజూరు చేయలేదు. రెండేళ్ళ క్రితమే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని ప్రకటించినప్పటికీ నేటికి దీని ఊసే లేకపోవడంతో జిల్లాకు చెందిన మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే మామిడి పూతతో పాటు పిందెలు వస్తున్నాయి. ఏప్రిల్‌లోగా పంట చేతికందే అవకాశాలు ఉన్నాయి. జిల్లా అధికార యంత్రాంగం చొరవచూపి బెల్లంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా 18,108 ఎకరాల్లో మామిడి తోటలసాగు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం 18,108 ఎకరాల్లో మా మిడి తోటలను సాగుచేస్తున్నారు. ఏటా 37,170 టన్నుల దిగుబడి అంచనా వేశారు. బెల్లంపల్లిలో 1,664 ఎకరాల్లో, కాసిపేటలో 51, తాండూర్‌లో 1,887 ఎకరాల్లో కలిపి బెల్లంపల్లి డివిజన్‌లో 3,602 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. భీమిని 144 ఎకరాల్లో, కన్నెపల్లి 182, నెన్నెల 5,832, వేమనపల్లి 70, భీమారంలో 2,322, చెన్నూర్‌లో 1,167, జైపూర్‌లో 1,908, కోటపల్లిలో 769, మందమర్రి 1,102 ఎకరాల్లో తోటలను సాగు చేస్తున్నారు. దండెపల్లిలో 384 ఎకరాల్లో, హాజీపూర్‌లో 159, జన్నారంలో 421, లక్షెట్టిపేటలో 41, మంచిర్యాలలో 2, నస్పూర్‌లో 3ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

**నిరుపయోగంగా మార్కెట్ షెడ్లు..**

కోట్ల రూపాయలు ఖర్చు చేసి మామిడి పండ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కవర్ షెడ్లు నిర్మించినా అవి నిరుపయోగంగా మారాయని రైతులు వాపోతున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో మామిడి పండ్లను అమ్ముతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. నాగపూర్‌లో సరైన గిట్టుబాటు ధర లభించక మధ్యదళారుల ప్రమేయంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మామిడి మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్ ప్లాంటు ఏర్పాటుకు నిధులు మంజూరయ్యేలా, అంతర్గత రోడ్లు నిర్మించేలా కృషి చేసీ క్రయవిక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యను గతంలో రైతులు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తిసుకపోగ ఆయన స్పందిస్తూ కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ కి సంబంధించిన అయ్యే ఖర్చు అంచనా వేయం తయారు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు సూచించిన ఇప్పటి వరకు ముందడుగు పడలేదు... ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే వినోద్ స్పందించి ఈ సంవత్సరం తాత్కాలిక కోనుగోలు చేపట్టాలని వచ్చే సంవత్సరం వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు...

### పెద్దఎత్తున నష్టపోతున్న రైతులు

మంచిర్యాల జిల్లాలోనే పండించే మామిడి పంటను జిల్లాలోనే కొనే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలి. పక్క రాష్ట్రంలో అమ్మకానికి వెళ్తే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సరైన గిట్టుబాటు రాక.. రవాణా ఖర్చులు, డ్యామేజ్ తోపాటు, పంటను లారీల నుండి దొంగలు దొంగిలించడంతో పెద్ద ఎత్తున రైతులకు నష్టం వస్తుంది ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని రైతుల కష్టాలు తీర్చేందుకు తప్పనిసరిగా మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

శ్యామ్ సుందర్, రైతు

# గంజాయి అక్రమ రవాణా,గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై పటిష్ట నిఘా



**జిల్లాలో విస్తృతా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు.**

**జిల్లాలో 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,ఐపీఎస్.**



అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి కిట్ల సహాయంతో, నార్కోటిక్ జాగిలాలతో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి ఈ సంవత్సరం 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన, సేవించిన వారి సమాచారం %=ూ-చీూదీ% 8712656392 నంబర్ కి అందించలని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.గంజాయి అక్రమ రవాణాపై ,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు.జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం %=ూ-చీూదీ% 8712656392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంజరుగుతుదని,గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం పై నంబర్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,



అస్త్రం ప్రతినిధి:గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పి వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి

**పలు వార్డులు, కొత్త చెరువు, రైతు బజార్ పరిశీలన**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



అస్త్రం ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల పట్టణం నిత్యం స్వచ్ఛతగా.పచ్చదనము గా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మ నగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రహదారులు, బతుకమ్మ ఘాట్ ను క్షేత్ర స్థాయిలో బుధవారం తనిఖీ చేశారు.సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని, కొత్త చెరువులోకి, ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని, పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని, లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల వెంట, ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.